క్లుప్తంగా

ముగిసిన నామినేషన్ల పర్వం

- కుప్పంలో 13 నామినేషన్లు



ఇండిపెండెంట్‌గా నామినేషన్ ఆర్‌ఓ అందజేస్తున్న భరత్ సతీమణి దుర్గ

కుప్పం: సార్వత్రిక ఎన్నికల భాగంగా గురువారం కుప్పం 13 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా పద్మిని ఇండిపెండెంట్‌గా నామినేషన్‌ను ఎన్నికల అధికారి శ్రీనివాసులుకు అందజేశారు. టీడీపీ అభ్యర్థి చంద్రబాబు నాయుడు తరపున 4వ సెట్ దాఖలైంది. అలాగే కాంగ్రెస్, నవరంగ కాంగ్రెస్, జైభారత్, బీఎస్పీ నుంచి అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వీరితో పాటు నలుగురు స్వతంత్ర అభ్యర్థులు కుప్పం అసెంబ్లీ స్థానానికి నామినేషన్లు వేశారు.

పలమనేరులో 12..

పలమనేరు: పలమనేరు శాసనసభ స్థానానికి నామినేషన్ల పర్వం గురువారం ముగిసింది. చివరి రోజు 12 నామినేషన్లు దాఖలైనట్లు రిటరిన్నంగ్ అధికారి మనోజ్‌రెడ్డి తెలిపారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బాబు బాలక్రిష్ణ, విడుదలై చిరుతుగల్ కచ్చి నుంచి వినోద్‌కుమార్, ఆల్ ఇండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ నుంచి కొత్తపల్లి ధనరాజ్, వైఎస్సార్‌సీపీ నుంచి వెంకటేగౌడ ప్రతిపాదకుడు మరో సెట్, కాంగ్రెస్ నుంచి శివకుమార్, ఉష రెండో సెట్, ఇండిపెండెంట్లుగా పవిత్ర కావలి, అరుణ్‌కుమార్, ఆర్.అమరనాథ్‌రెడ్డి, అమరనాథరెడ్డి, బొమ్మనపల్లి లక్ష్మన్న, దామోదర్ నాయుడు నామినేషన్లు వేశారని వివరించారు. ఇప్పటి వరకు మొత్తం నామినేషన్లు 33 ఉన్నట్టు ఆయన తెలిపారు.

27న జాబ్‌మేళా

కుప్పం రూరల్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం జాబ్‌మేళా బీ సీఎస్ ట్రస్ట్, ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు తెలిపారు. ఉదయం 8.30 నుంచి 5 గంటల వరకు నిర్వహించే ఈ మేళాలో 25 సంస్థలు పాల్గొననున్నట్టు చెప్పారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఎడ్యుకేషన్ విభాగాలకు చెందిన సంస్థలు రానున్నట్లు చెప్పారు. జాబ్ మేళాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజనీరింగ్ ఉత్తీర్ణులైన వారు పాల్గొనవచ్చని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు జిరాక్స్ పత్రాలతో కళాశాలకు రావాలన్నారు. పూర్తి వివరాలకు 9603929625, 6303912518, 9542423396 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

పాలిసెట్‌కు నిమిషం ఆలస్యమైనా అనుమతించం

కుప్పం రూరల్: పాలిసెట్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 27న ఉదయం 10 గంటల హాజరు కావాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబోమని పాలిసెట్ -2024 జిల్లా కో-ఆర్డినేటర్ జగన్నాథరావు చెప్పారు. జిల్లాలో కుప్పంలో 2, పలమనేరులో 5 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కుప్పంలో 561 మంది, పలమనేరులో 1243 మంది పరీక్షలకు హాజరు కాను న్నట్లు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తేరాదని హెచ్చరించారు. రెండు పెన్సిళ్లు, షార్ప్‌నర్, బ్లాక్ పాయింట్ పెన్ను మాత్రమే తెచ్చుకోవాలన్నారు.

గంగమాంబకు పొంగళ్లు సమర్పణ



పొంగళ్లు పెట్టడానికి వెళ్తున్న మహిళలు

బైరెడ్డిపల్లి: పెద్దచల్లారగుంట సమీపంలోని కామిదొడ్డి గంగజాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి మహిళలు పొంగళ్లు సమర్పించారు. 22 గ్రామాలకు చెందిన మహిళలు అమ్మవారికి పొంగళ్లు వండి, నైవేద్యంగా పెట్టారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కారు.

పంటలపై ఏనుగుల దాడి

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లె పంచాయతీ గోవిందరాజపురం అటవీ పరిధిలోని పంటలపై ఏనుగుల గుంపు దాడి చేసి పంట నష్టం కలిగించాయి. స్థానిక రైతులు సుబ్రమణ్యం, శంకరప్పకు చెందిన రాగి, టమాట పంటలను ఏనుగులు తొక్కివేశాయి. అలాగే నవీన్ రెడ్డి, ఉమాపతి అరటి చెట్లను విరిచివేశాయి.

బట్టందొడ్డిలో 'ఫ్యామిలీ డాక్టర్'

పెద్దపంజాణి: మండలంలోని బట్టందొడ్డి లో గురువారం పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి టి.మురళి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 66 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామంలో మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులు, ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారిని పరీక్షించారు.

ఇంట్లో చోరీ

గంగవరం : మండలంలోని సాయిగార్డెన్ సిటీలో ఉన్న ఓ ఇంట్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సీఐ చిన్నగోవింద్ గురువారం ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. వివరాలు... సంతానం, తన భార్య, కోడలు, మనవడితో కలిసి కాపురం ఉంటున్నారు. రాత్రి 10 గంటలకు ఇంటికి తాళం వేసుకుని అందరూ పై ఫ్లోర్‌లోకి వెళ్లి పడుకున్నారు. ఇదే అదునుగా కొందరు దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాను పగులగొట్టి 120 గ్రాముల బంగారం, రూ. 2వేల నగదు అపహరించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అధికారంలోకి రావడమే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును చాటిచెప్పండి
- టీడీపీ, పచ్చమీడియా దుష్ప్రచారాన్ని ఎండగట్టండి
- ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చూడటమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి కరసనపల్లెలో ఎన్ఆర్ఐ విభాగానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేంద్రరెడ్డితో కలసి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి పలమనేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడం కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్‌లో అత్యధిక మైజారిటీ సాధించేందుకు శక్తివంచన లేకుండా అన్ని మార్గాల్లో చూడాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధి, కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించిన సంక్షేమ పథకాల ఫలాల గురించి మరోసారి విస్తృతంగా చాటిచెప్పాలన్నారు. అలాగే టీడీపీ నాయకులు, పచ్చమీడియా పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని, వారి పాలనలో ఎంతగా దోచుకున్నారో కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. టీడీపీ పాలనతో పోలిస్తే వైఎస్సార్ సీపీ పాలనలో పథకాలు ఎవరి సిఫార్సులు లేకుండా, పేదరికం, అర్హతే ప్రామాణికంగా ప్రజల ముంగిటకు ఎంత చేరువ చేశామో కూడా తెలియజేయాలని సూచించారు. ఓటర్ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించేలా చూడాలని కోరారు.

టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరిక

మండలంలోని చలమంగళం పంచాయతీ చిన్నేపల్లెకు చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పి బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎస్ఆర్ఐ విభాగానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేంద్రరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మద్దేపల్లె చెందిన 50 మంది ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, తాము సీఎం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులైన పార్టీలో చేరామని, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి, నాయకులు గణేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీబాబు, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచ్ నాగశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వెంకటేగౌడ, జ్ఞానేంద్రరెడ్డి

పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం

గంగవరం: పలమనేరులో ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ గురువారం ప్రారంభించారు. తొలుత ఎద్దులచెరువు కట్టపై ఉన్న ఓంశక్తి ఆలయం, మండలంలోని బాబా ఆలయంలో సాయి నాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

35 వాల్మీకి కుటుంబాలు..

గంగవరం: మండలంలోని రెంటకుంట్ల, పాతూరు గ్రామాలకు చెందిన 35 క్రియాశీలక టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గురువారం ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో ఈ గ్రామాల్లోని వాల్మీకి కుటుంబాలు చేరడం విశేషం! ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి తాము వైఎస్సార్‌సీపీలో చేరినట్టు పేర్కొన్నాయి. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో గంగవరం మాజీ సర్పంచ్ సుబ్బమ్మ, కుమారుడు రామక్రిష్ణ, భాస్కర్, సెల్వరాజ్, సుబ్రమణ్యం, నారాయణప్ప, శివ, వరలక్ష్మి, భాస్కర్, వాసు, సుబ్రమణ్యం, మోహన్, లోకేష్, రాధ, సోమరాజ్, వెంకటరమణ, చిన్న, లక్ష్మీపతి, స్వప్న, ప్రసాద్, అల్‌మాస్, నజీర్, మణి, తిలకమ్మ, సుబ్బమ్మ, మదన్‌కుమార్, నారాయణస్వామి, సుబ్రమణ్యం, చెంగమ్మ, నారాయణప్ప, వెంకటేష్, శేఖర, సరిత, శంకర తదితరులు ఉన్నారు. వీరికి పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన రెంటకుంట్ల, పాతూరు వాసులు

మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న ధ్యేయం



పార్టీలో చేరిన వారితో పావనీగౌడ, నాయకులు



ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ, నాయకులు

- ఎన్నికల ప్రచారంతో ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ

వి.కోట: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని, ఆయన పాలనను మరోసారి నిండుమనస్సులో దీవించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ కోరారు. బుధవారం ఆమె మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ కేంద్రంతో పాటు గూబులబండ, చిన్నాగనపల్లె, నెల్లితిప్ప, కొత్తపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులకు కరపత్రాలు అందజేసి, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తన భర్తతోపాటు ఎంపీగా రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఆదర్శవంతమైన పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం చేసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ యువరాజు, ఆయన సతీమణి షాలిని, వైస్ ఎంపీపీ లక్ష్మన్ రెడ్డి, సర్పంచ్ దామోదరం, సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, శ్రీరాములురెడ్డి, నాయకులు సేట్, రాధాకృష్ణ, భూపతి, నరేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, బాబు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

మండలంలోని ముదరందొడ్డికి చెందిన నారాయణరెడ్డి, సుద్దులకుప్పంకు రవి తమ కుటుంబ సభ్యులతో పావనీగౌడ సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆమె స్వాగతించారు.



ఫ్యాన్ గురుక్తు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ లక్ష్మి

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం..

వి.కోట: వైఎస్సార్ సీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని కోరుతూ వి.కోట సర్పంచ్ పీఎస్ లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఎన్నికల ప్రచారం చేశారు. గురువారం స్థానిక భారత్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు మేస్త్రీ

ఈ పేటకు నేనే మేస్త్రీ
నిరుపేదల పాలిటి పెన్నిధి
కాయాకష్టం చేసే వాళ్లకి
అండగ నిలిచే మేస్త్రీ
నేనే పలమనేరు మేస్త్రీ..



అనే లెవెల్లో వెంకటేగౌడ తన ఒరిజినల్ క్యారెక్టర్‌లో కొంతసేపు జీవించారు. ఎమ్మెల్యే అయినా భేషజాలకు పోకుండా తనకు జీవితాన్ని ఇచ్చిన వృత్తిపై మమకారాన్ని చాటుకుని అందరి మనసులు గెలిచారు. ఆయన తాపీ మేస్త్రీగా పనిచేసి ఈ స్థాయికి చేరుకోవడం తెలిసిందే. గురువారం ఆయన స్థానిక కొత్తపేటలో ఎన్నికల ప్రచారం చేశారు. ఒక చోట మండుటెండలో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు కనిపించారు. సరాసరి నేరుగా అక్కడికి వెళ్లి తాపీ అందుకున్నారు. కూలీలను కొంతసేపు విశ్రాంతి తీసుకోమన్నారు. ఒకటి నిలువు, రెండు అడ్డం ఇటుకలు వరస పేరుస్తూ, సిమెంటు కలిపిన ఇసుకను తాపీతో వేస్తూ, మూడు వరుసలతో గోడ నిర్మాణ పనులు 20 నిమిషాల పాటు చేశారు. అక్కడి వారికంటే వేగంగా, పనిలో తన నైపుణ్యాన్ని చాటారు. కూలీలు నిండుమనస్సుతో ఆయన్ను దీవించారు. -పలమనేరు

ఎవడు కొడితే మైండు దిమ్మ తిరిగి..!

'ఎవడు కొడితే దిమ్మ తిరిగి మైండు బ్లాంక్ అవుతుందో ఆడే పండుగాడు'- ఇది ఓ బ్లాక్ బస్టర్ అయిన సినిమాలో హీరో డైలాగ్. పాపం..ఇప్పుడు మాజీ మంత్రి అమరన్న పరిస్థితీ సేమ్ టు సేమ్. మందు కొట్టకనే మైండ్ బ్లాంక్ అవుతున్న పరిస్థితి. మరి దెబ్బ కొట్టింది మామూలోళ్లు కాదుగా..! సాక్షాత్తు సోదరుడు ఎస్.శ్రీనాథరెడ్డి, ఆయన సతీమణి అనూషారెడ్డి కావడంతో ఆయన నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్టైంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శిస్తుండటం అవకాశంగా తీసుకుని న్యాయం..అన్యాయం..గురించి అమరన్న మీటింగుల్లో ఓ అని లెక్చర్లు దంచారు.. ఇప్పుడా దంపుడు దెబ్బ రివర్స్ గేర్‌లో ఆయనకే పడేసరికి మైండ్ బ్లాంక్ అయ్యింది. శ్రీనాథ్‌రెడ్డి తన సతీమణి అనూషారెడ్డితో కలిసి పులివెందులలో సీఎం సమక్షంలో పార్టీలో చేరడమే దీనికి ప్రధాన కారణం. గత ఎన్నికల్లో పుంగనూరు నుంచి అనూషారెడ్డి టీడీపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై పోటీ చేయడం విదితమే. తర్వాత కాలంలో అనూషా దంపతులను చంద్రబాబు పక్కన పెట్టారు. చల్లాబాబును నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. ఇది వారికి మింగుడు పడలేదు. అయినా నామినేషన్‌కు సైతం ఆహ్వానించపోవడంతో తమను పార్టీ కరివేపాకులా వాడుకుందని రగిలిపోయారు. మంత్రి పెద్దిరెడ్డిని, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీన్ కట్ చేస్తే..పార్టీ మారి 'సైకిల్'కు భారీ పంక్చర్ చేశారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అయ్యింది. -పలమనేరు



మంత్రి, ఎంపీతో శ్రీనాథ్‌రెడ్డి దంపతులు

పలమనేరులో జీరో షాడో డే



సూరీడు నిప్పులు కక్కుతున్నా మనిషి నీడ కనిపించని దృశ్యం

పలమనేరు: స్థానిక జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం జీరో షాడో డే(శూన్య నీడ దినోత్సవం) నిర్వహించారు. మకరరేఖ, కర్కాటక రేఖల మధ్య 23.5 డిగ్రీల్లో సూర్యకిరణాలు నేరుగా భూమిపై పడడంతో మన నీడ మనకు కనిపించదని జేవీవీ రాష్ట్ర నాయకులు యుగంధర్ తెలిపారు. దీనిని స్థానిక సభ్యులు, టీచర్లతో కలసి మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 13 నిమిషాలకు ప్రయోగాత్మకంగా నిరూపించారు. జేవీవీ నాయకులు గిరిధర్‌మూర్తి, బాలచైతన్య, సుదర్శనాచారి, ప్రకాష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



భరత్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

గుడుపల్లె: తెలుగు దేశం పార్టీకి చెందిన పది కుటుంబాల నాయకులు వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్ సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి భరత్ సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని గుడికొత్తూరుకు చెందిన రఘునాథ్ టీడీపీ పాలనలో ఏఎంసీ డైరెక్టర్, పంచాయతీ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి పాలనలో నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూండటంతో ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్టు చెప్పారు. తనను నమ్ముకున్న పేదలకు న్యాయం చేయవచ్చని నమ్మకంతో టీడీపీకి గుడ్‌బై చెప్పి చేరినట్టు పేర్కొన్నారు. ఎన్నికలలో భరత్‌ను గెలిపించేందుకు ఊరూరా ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దంపతుల నివాళి

శాంతిపురం: మండలంలో కడపల్లె పంచాయతీలోని పోడూరులో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త చిన్నకన్నప్ప(54) కుటుంబాన్ని కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ తన సతీమణి దుర్గతో కలిసి పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నకన్నప్ప బుధవారం రాత్రి మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ దంపతులు గురువారం ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒక మంచి వ్యక్తిని, క్రమశిక్షణ గల కార్యకర్తను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



నివాళులర్పిస్తున్న భరత్ దంపతులు

గ్రామాలలో ఊపందుకున్న ప్రచారం

గుడుపల్లె: మండలంలోని గ్రామాలలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారాలు ఊపందుకున్నాయి. గురువారం ఎంపీపీ వరలక్ష్మి ఆధ్వర్యంలో కంచిబందార్లపల్లె, యామగానపల్లెలో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా కేఆర్‌జే భరత్, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

మలేరియా రహిత సమాజమే లక్ష్యం



పలమనేరు: మలేరియా అవగాహన ర్యాలీ



బైరెడ్డిపల్లెలో..



పలమనేరు: మాట్లాడుతున్న ప్రిన్సిపల్



గంగవరం పీహెచ్‌సీలో..



గంగవరం: పత్తికొండ పీహెచ్‌సీలో..

పలమనేరు: మలేరియా రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించింది. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను ఆయన వివరించారు. ఇదే కార్యక్రమాన్ని పట్టణంలోని కాకాతోపు అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది నిర్వహించారు. మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఆశా మాట్లాడుతూ, మలేరియా వ్యాధికి కారణమైన దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లలో దోమకాటుకు గురికాకుండా ఉండేందుకు రాత్రిపూట దోమతెరలను వాడటం మంచిదన్నారు. నీటిని నిల్వ ఉంచుకోకుండా వారానికోసారి డ్రైడే పాటించాలన్నారు. జువాలజీ అధ్యాపకులు జయశంకర్, సబ్‌యూనిట్ అధికారి జైశంకర్, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

బైరెడ్డిపల్లె: ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని బైరెడ్డిపల్లె, తీర్థం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు విజయ్‌చంద్ర, పద్మావతి మాట్లాడారు. దోమల వలన కలిగే మనుషులకు వచ్చే వివిధ జ్వరాల గురించి వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. రాత్రి పూట దోమతెరలు వాడాలన్నారు. మలేరియా వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధిగా అని, ఎవరూ దీనిబారిన పడకుండా చూడటమే తమ ర్యాలీ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు సావిత్రమ్మ, శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగవరం, పత్తికొండ పీహెచ్‌సీల వైద్యాధికారులు శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మలేరియా కారకమైన దోమ, ఆ దోమ కాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.రాత్రి పూట దోమతెరల వాడకం, ఇంటి చుట్టూ వేపాకు పొగ వేసుకోవడం, కాలువల పరిశుభ్రత, బ్లీచింగ్ స్ప్రే వంటివి చేయాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇళ్లలోని నీటి తొట్టెల్లో లార్వాలు లేకుండా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- పూటకో పార్టీతో జత కట్టే నైజం ఆయనది
- మంచి చేసిన ప్రభుత్వాన్నే ఆశీర్వదించండి
- సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టండి
- ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు పూటకో పార్టీతో జత కట్టడమే ఆయన నైజమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు విమర్శించారు. ఆయన అధికారం కోసం ప్రజలను మరోసారి వంచించేందుకు చెబుతున్న మాటలు, ఆచరణ సాధ్యం కాని హామీలను నమ్మరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆల్లపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో గురువారం జెడ్పీ చైర్మన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, పేదలందరికీ సంక్షేమం కోరే పార్టీ వైఎస్సార్‌సీపీ అని, నవరత్నాల పథకాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని, తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలు సిఫార్సులు చేసిన వారికే సంక్షేమ పథకాల ఫలాలు అరకొరగా అందేవని, అధికభాగం పార్టీ నాయకులు, కార్యకర్తలే వాటిని పొందేవారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇలాంటి దోపిడీకి చెక్ పెట్టి, అర్హుల ఇళ్ల ముంగిటకే పథకాల ఫలాలను అందజేసిందనేది గుర్తెరగాలని కోరారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి రెండు ఓట్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్ రమణారెడ్డి, ఝాన్సీలక్ష్మి, దేవేంద్రరెడ్డి, రాజప్ప, నారాయణరెడ్డి, చంద్రమౌళి, ఎంపీటీసీలు వినాయకం, నాగరాజు, ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు తబ్రాజ్‌బాషా, ఫైజుల్లా, షాకీర్, చంద్రశేఖర్, నాగభూషణంరెడ్డి, జయకుమార్‌రెడ్డి, వెంకట్రమణ, శ్రీనివాసులు, రెడ్డెప్ప పాల్గొన్నారు.



ఆల్లపల్లె మిట్టపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



మూగనపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి ప్రచారం



పుంగనూరు: వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం ఉదయం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా మండలంలోని చదళ్లలో పలువురు నాయకులను పార్టీలోకి చేర్చుకుంటారని తెలిపారు. అక్కడి నుంచి నేరుగా పట్టణంలోని ఎన్‌ఎస్.పేటలో గడప గడపకు వైఎస్సార్‌సీపీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు మండల మీట్

చౌడేపల్లె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివప్రసాద్ తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

లక్కీడిప్ విజేతలకు బహుమతులు



బహుమతులు అందిస్తున్న డీఎం

పుంగనూరు: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి రాయచోటి, కలికిరి, ముళ్‌బాగల్, దొడ్డిపల్లి, తిరుపతికి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన లక్కీడిప్ విజేతలకు బహుమతులు అందించినట్లు డీఎం సుధాకరయ్య తెలిపారు. గురువారం డిపోలో లక్కీడిప్ నిర్వహించారు. ఇందులో ప్రయాణికులు వసంత, మనోహర్, వెంకటరమణ, మస్తాన్, మనీల, తేజశ్రీ, చంద్రమోహన్‌లకు బహుమతులు లభించాయన్నారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్, సంధ్య, మెకానికల్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, ఆర్టీసీ కార్మిక సంఘ నేత కరీముల్లా పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణోత్సవం రేపు

సదుం: మండలంలోని బూరగమంద పంచాయతీ రామాపురంలోని కోదండ రామాలయంలో 27న సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయం 7 గంటలకు అభిషేకాలు, 11 గంటలకు సీతారామ కల్యాణోత్సవం, మధ్యాహ్నం 1 గంటకు అన్నదానం ఉంటుందన్నారు. 2 గంటలకు హరికథా కాలక్షేపం, సాయంత్రం 7 గంటలకు పుష్పపల్లకీ ఊరేగింపు, 9 గంటలకు నాటక ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

నేడు జిల్లేడుపల్లెలో ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం జిల్లేడుపల్లె, మంగళపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు జిల్లేడుపల్లె, సాయంత్రం 5 గంటలకు మంగళపల్లె పంచాయతీలో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఐరాల మండలంలో..

ఐరాల: పుల్లూరు పంచాయతీలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఎవడు కొడితే మైండు దిమ్మ తిరిగి..!



మంత్రిని కలిసిన శ్రీనాథ్‌రెడ్డి దంపతులు

'ఎవడు కొడితే దిమ్మ తిరిగి మైండు బ్లాంక్ అవుతుందో ఆడే పండుగాడు'- ఇది ఓ బ్లాక్ బస్టర్ అయిన సినిమాలో హీరో డైలాగ్. పాపం..ఇప్పుడు మాజీ మంత్రి అమరన్న పరిస్థితీ సేమ్ టు సేమ్. మందు కొట్టకనే మైండ్ బ్లాంక్ అవుతున్న పరిస్థితి. మరి దెబ్బ కొట్టింది మామూలోళ్లు కాదుగా..! స్వాక్షాత్తు సోదరుడు ఎస్.శ్రీనాథరెడ్డి, ఆయన సతీమణి అనూషారెడ్డి కావడంతో ఆయన నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్టైంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శిస్తుండటం అవకాశంగా తీసుకుని న్యాయం.. అన్యాయం.. గురించి అమరన్న మీటింగుల్లో ఓ అని లెక్చర్లు దంచారు.. ఇప్పుడా దంపుడు దెబ్బ రివర్స్ గేర్‌లో ఆయనకే పడేసరికి మైండ్ బ్లాంక్ అయ్యింది. శ్రీనాథ్‌రెడ్డి తన సతీమణి అనూషారెడ్డితో కలిసి పులివెందులలో సీఎం సమక్షంలో పార్టీలో చేరడమే దీనికి ప్రధాన కారణం. గత ఎన్నికల్లో పుంగనూరు నుంచి అనూషారెడ్డి టీడీపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై పోటీ చేయడం విదితమే. తర్వాత కాలంలో అనూషా దంపతులను చంద్రబాబు పక్కన పెట్టారు. చల్లాబాబును నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. ఇది వారికి మింగుడు పడలేదు. అయినా నామినేషన్‌కు సైతం ఆహ్వానించపోవడంతో తమను పార్టీ కరివేపాకులా వాడుకుందని రగిలిపోయారు. మంత్రి పెద్దిరెడ్డిని, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీన్ కట్ చేస్తే..పార్టీ మారి 'సైకిల్'కు భారీ పంక్చర్ చేశారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అయ్యింది.

– పలమనేరు

మోడల్‌గా పదిలో సెంచరీ!

- పది ఫలితాల్లో మోడల్ స్కూల్ అదుర్స్
- 568 మార్కులు సాధించిన విద్యార్థి
- నాడు–నేడుతో పెరుగుతున్న ఫలితాలు



పదిలో ఉత్తీర్ణత సాధించిన ఆదర్శ విద్యార్థులు

రొంపిచెర్ల: పది పరీక్ష ఫలితాలలో రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు. రొంపిచెర్లలో 2018వ సంవత్సరంలో ఆదర్శ పాఠశాలను ప్రారంభించారు. అప్పటి నుంచి పేద విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి అందరి మన్ననలను పొందుతున్నారు. ఈ ఏడాది పదిలో ఎం.పరహాబేగం 568, ఎస్.షహ్నుమ 554, ఎస్.పరహన 550, టి.హర్షిత 548, ఎస్.నౌజియా సుల్తానా 539 మార్కులు సాధించారు. 48 మంది విద్యార్థులకుగాను 48 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. దీంతో పలువురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. 2020–21 సంవత్సరంలో 32 మంది విద్యార్థులు, 2022లో 36 మంది, 2,23లో 47 మంది, 2024లో 48 మంది ఉతీర్ణత సాధించారు. నాలుగు సంవత్సరాలుగా 100 శాతం ఫలితాలను సాధిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా చాలీచాలని గదులలో విద్యా బోధన చేశారు. అయితే ప్రస్తుతం నాడు–నేడులో మోడల్ స్కూల్ హాస్టల్ భవనాన్ని అధునాతనంగా నిర్మించారు. దీంతో స్వంత భవనంలోకి మోడల్ స్కూల్‌ను మార్పు చేశారు. ఆదర్శ పాఠశాలలో సీట్ల కోసం విద్యార్థులు పరుగులు తీస్తున్నారు. మంచి ఫలితాలు సాధించడం ఇంగ్లిషు మీడియంలో విద్యాబోధన చేయడంతో ఆదర్శ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుంది.

బీసీ హాస్టల్ విద్యార్థుల సత్తా..

రొంపిచెర్ల బీసీ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు చదువులో అభివృద్ధి వైపు నడుస్తున్నారు. హాస్టల్ విద్యార్థుల అభివృద్ధికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈఏడాది పది ఫలితాలలో రొంపిచెర్ల బీసీ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ సంవత్సరంలో బీసీ హాస్టల్‌లో 100 శాతం ఫలితాలు సాధించారు. హాస్టల్ విద్యార్థి గోవర్దన్ 556 మార్కులు సాధించారు. దీంతో పేద విద్యార్థులు అందరు బీసీ హాస్టల్ వైపు పరుగులు తీస్తున్నారు.



అధునాతనంగా హాస్టల్ భవనం



రొంపిచెర్ల బీసీ హాస్టల్‌లో 100 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు

కేజీబీవీలో ..100 శాతం

రొంపిచెర్ల కస్తూర్బా గురుకుల పాఠశాలలో కూడా పదిలో 100 శాతం ఫలితాలను సాధించారు. ఈ ఏడాది 36 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 36 మంది ఉత్తీర్ణత అయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడంతో రొంపిచెర్లలో ప్రైవేటు పాఠశాలలు మూత పడుతున్నాయి.

నాణ్యమైన విద్యే లక్ష్యం..



ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం. తక్కువ కాలంలో మంచి ఫలితాలు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నాం. దీనికి విద్యార్థులు కూడా కష్టపడి చదువుతున్నారు. నాడు–నేడుతో హాస్టల్ భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది. దీంతో పాఠశాలలో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది నుంచి ఇంటర్ తరగతులను ప్రారభిస్తున్నాం.

– ప్రిన్సిపల్ సరళ, ఆదర్శ పాఠశాల

నాడు–నేడుతో హాస్టల్..



నాడు నేడు పథకంలో రొంపిచెర్ల ఆదర్శ పాఠశాలకు రూ. 2.68 కోట్లతో హాస్టల్ భవనాన్ని నిర్మించాం. ఐదేళ్లుగా పాఠశాల కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నా. నా కుమారుడు, కుమార్తె ఇక్కడే చదువుకున్నారు. అద్దె భవనాలతో నడుస్తున్న ఆదర్శ పాఠశాలకు రూపురేఖలు తీసుకొచ్చాం. తరగతి గదుల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఆదర్శ పాఠశాల అభివృద్ధికి అధికారులు, ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసింది.

– చైర్ పర్సన్, మీనాక్షి, రొంపిచెర్ల

నామినేషన్ల గడువు ముగిసింది

- నేడు పరిశీలన
- మొత్తం నామినేషన్లు 35
- 29న ఉపసంహరణ



మాట్లాడుతున్న ఆర్వో మధుసూదన్‌రెడ్డి

పుంగనూరు: పుంగనూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు గురువారం గడువు ముగిసే సమయానికి 15 మంది అభ్యర్థులు, 35 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్ఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం మాత్రం 13 నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. ఇందులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసెట్ల నామినేషన్లు, ఆయన సతీమణి పి.స్వర్ణలత రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారన్నారు. టీడీపీ అభ్యర్థి చల్లారామచంద్రారెడ్డి రెండుసెట్ల నామినేషన్లు, ఆయన కుమార్తె చల్లా పూజారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే బీసీవై పార్టీ నాయకుడు బోడే రామచంద్ర యాదవ్ మూడుసెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు ఎస్‌డీపీఐ పార్టీ తరఫున షేక్ జమీర్, స్వతంత్ర అభ్యర్థిగా పి.ఫయాజ్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో పేర్కొన్నారు.

నేడు పరిశీలన...

పుంగనూరు ఎమ్మెల్యే పదవికి దాఖలు చేసిన నామినేషన్లను ఆర్వో కేంద్రంలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి పరిశీలిస్తామని ఆర్వో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అభ్యర్థులకు సమాచారం అందించామన్నారు. అభ్యర్థి లేదా వారి తరఫున ఏజెంట్లను పరిశీలనకు అనుమతిస్తామన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

29న ఉపసంహరణ ...

ఈనెల 29న ఎమ్మెల్యే పదవికి దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్వో తెలిపారు. నామినేషన్ పత్రాలను సాయంత్రం 3 గంటలలోపు ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

మలేరియా నిర్మూలనకు కృషిచేయాలి



తవణంపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

తవణంపల్లె: మలేరియా నిర్మూలనకు అందరూ కృషిచేయాలని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తవణంపల్లెలో వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైద్యాధికారులు డాక్టర్ మోహన్‌వేలు, డాక్టర్ వినయ్‌కుమార్, సీహెచ్ఓ రాజామణి, ఆరోగ్య పర్యవేక్షకులు రాజశేఖర్, నిర్మలమ్మ, రెడ్డెమ్మ, శ్రీహరి, ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: స్థానిక పీహెచ్‌సీలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీ నుంచి వైద్య సిబ్బందితో కలిసి పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత మలేరియా అంతం.. మన పంతం నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ సుగుణవతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు కృషి

యాదమరి (బంగారుపాళెం): మలేరియా నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సురేఖ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం యాదమరిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ లక్ష్మీనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మలేరియా నిర్మూలనపై రొంపిచెర్లలో వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి దినేష్ కుమార్ నాయక్, మలేరియా యూనిట్ అధికారి సాగర్, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్‌వైజర్ పంకజ పాల్గొన్నారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది కల్లూరులో ర్యాలీ నిర్వహించారు. కల్లూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.హరిప్రియ, డా.సుబ్రమణ్యం, హెల్త్ సూపర్‌వైజర్ శారద పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: పట్టణంలో వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. చౌడేపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారిణి పూజ, సూపర్‌వైజర్ బహుద్దీన్, పాల్గొన్నారు.



ఐరాలలో వైద్యసిబ్బంది ర్యాలీ



యాదమరిలో అవగాహన ర్యాలీ



రొంపిచెర్లలో ర్యాలీ



కల్లూరులో ర్యాలీ



చౌడేపల్లెలో వైద్యసిబ్బంది ర్యాలీ

టీడీపీ మాటల వేధింపులతో రాజీనామా



ఐరాల: రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

ఐరాల: మండలంలోని పలు గ్రామ సచివాలయాల పరిధిలోని 50 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఇందుకు సంబంధించి రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ టీడీపీ నేతల విమర్శలకు మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై సంక్షేమ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.



సంక్రాంతిపల్లెలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు

బంగారుపాళెం మండలంలో..

బంగారుపాళెం: తిమ్మోజుపల్లె, సంక్రాంతిపల్లె, కాటప్పగారిపల్లె పంచాయతీలలో గురువారం పలువురు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఎన్నికల కోడ్ పేరుతో టీడీపీ, జనసేన పార్టీలు ప్రజాసేవకు దూరం చేయడంతో మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు తెలిపారు.

చివరిరోజు 14 నామినేషన్లు

పూతలపట్టు: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గురువారం ఒక్కరోజు 14 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి చిన్నయ్య తెలిపారు. అందులో జై మహాభారత్ పార్టీ తరఫున గోపాల్ 1, సమాజ్‌వాదీ ఆమూరు పురుషోత్తం 1, వైఎస్సార్‌సీపీ పద్మ 1, నేషనల్ కాంగ్రెస్ ఎంఎస్.బాబు1, సి. ప్రవీణ్‌కుమార్ 1, టీడీపీ కలికిరి మురళిమోహన్ 2, తామరకన్ను1, జై భీమారావ్ పార్టీ తరఫున శివకుమార్1, జై భారత్ పార్టీ ఇంద్రసేన1, భారత చైతన్య యువజన పార్టీ హరిప్రసాద్1, విడుదలై చిరుతాంగల్ కచ్చి పార్టీ సంతోష్1, జనసేన పార్టీ అరవింద్1, నవరంగ కాంగ్రెస్ వి.బాబు 1 నామినేషన్లు వేసినట్లు తెలిపారు. మొత్తం 32 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్లను స్థానిక ఆర్వో కార్యాలయంలో పరిశీలిస్తున్నట్లు ఆర్వో చిన్నయ్య తెలిపారు.

రెండు జీపులు ఢీ

మదనపల్లె సిటీ: రెండు జీపులు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మదనపల్లె మండలం సీటీఎం వద్ద గురువారం జరిగింది. చిత్తూరు జిల్లా ఐరాల మండలం పాటూరుకు చెందిన రమేష్(55) టాటా ఏస్ వాహనంలో పీలేరు నుంచి మదనపల్లెకు వెళుతోంది. అదే సమయంలో అనంతపురం జిల్లా కల్యాణదుర్గానికి చెందిన వేణుగోపాల్(28) ఐచర్ వాహనంలో తిరుపతికి వెళుతుండగా సీటీఎం వద్ద ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని స్థానికులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఉదయమే పనులకెళ్లేలా అవగాహన

చౌడేపల్లె: ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పనులకెళ్లే కూలీలు ఉదయం 6 గంటలకల్లా పనులకు వెళ్లేలా కూలీలకు సిబ్బంది అవగాహన కల్పించాలని డ్వామా ఏపీడీ నీలిమ ఆదేశించారు. గురువారం దుర్గసముద్రం, పుదిపట్ల పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పురోగతి సాధించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీఓ శ్రీనివాస్ యాదవ్, జేఈ ధనుంజయుడు, టీఏలు అమరనాథ్, సయ్యద్ బాషా ఉన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ

పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి గెలుపు కోసం..

పుంగనూరు: పట్టణంలోని కట్టకిందపాళ్యం, ఎంబీటీ రోడ్డు, నాగపాళ్యంలో పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, ప్రభాకర్, శరణ్ గురువారం ప్రచారం నిర్వహించారు. అలాగే కొత్తపేటలో కౌన్సిలర్ మమత, నేత లక్ష్మణరాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాన బాలగణేష్, శ్రీనివాసులు, రెడ్డెప్ప, పీఎల్.శ్రీధర్, మహేంద్రరావు, శ్రీధర్‌రెడ్డి, తీర్థానందరెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడ్డంవారిపల్లె పంచాయతీ బత్తలాపురంలో చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, సర్పంచ్ భాగ్యవతితో కలిసి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా పందిళ్లపల్లె పంచాయతీలో వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, దిగువపల్లె పంచాయతీలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, పాల ఏకరి రాష్ట్ర డైరెక్టర్ లడ్డు రమణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఏ.కొత్తకోట పంచాయతీలో బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, సర్పంచ్ రిజ్వాన, ఉప సర్పంచ్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరత్న నేతలతో కలిసి ప్రచారం చేశారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): వెంకటదాసరపల్లె పంచాయతీలో గురువారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింట కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాథమునిరెడ్డి, నాయకులు దామోదర్, అమరనాథరెడ్డి, వెంకటాచలం, ప్రభాకర్, బాబు పాల్గొన్నారు.




పుంగనూరులో ప్రచారం చేస్తున్న నేతలు

సదుంలో..


సదుం: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పుట్టావారిపల్లె, ఇందిరానగర్ తాండా, కొత్తపల్లె, ఎస్ఎం పల్లె, వైఎస్సార్ కాలనీ, తిమ్మానాయనపల్లె పంచాయతీ పరిధిలోని దిగువ కురవపల్లె సజ్జల వారిపల్లెలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్‌లు ఉషారాణి, మురళీ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆనంద, మంగమ్మ, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్, నేతలు సయ్యద్ బాషా, షబ్బీర్, శివారెడ్డి, దామోదర్‌రెడ్డి, చిన్న రమణ, హరినాథరెడ్డి, మనోజ్, రాజశేఖర్, వాసు, శ్రీధర్‌రాజు, పుత్రాజు, మస్తాన్, మల్‌రెడ్డి, కాలేషా పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..


రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోటకాడపల్లె, దళితవాడ, గుండ్లూరివారిపల్లె, క్రాస్ రోడ్డు కాలనీ, బొమ్మయ్యగారిపల్లెల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, పి.మదనమోహన్ రెడ్డి, కోటా వెంకటరమణ, డాక్టర్ శ్రీనాథ్, జి.రామచంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సైపుల్లాఖాన్, బాలాజి, మహదేవ అచ్చారి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, పి.చంద్రారెడ్డి, శ్రీనాథరెడ్డి, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వెంకటదాసరపల్లెలో ఓటర్లను అభ్యర్థిస్తున్న నేతలు



సదుంలో నేతల ప్రచారం



సదుంలో ప్రచారం చేస్తున్న నేతలు



గడ్డంవారిపల్లెలో నేతల ప్రచారం



దిగువపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు



చిట్టిలివారిపల్లెలో నేతల ప్రచారం

సునీల్, రెడ్డెప్ప గెలుపు కోసం..

యాదమరి (బంగారుపాళెం): పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు మద్దతుగా గురువారం యాదమరి మండలంలోని ముద్దురామాపురం, భూమిరెడ్డిపల్లె గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ధనంజయరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ సురేష్‌బాబు, వైస్ ఎంపీపీలు హరినారాయణరెడ్డి, రవీంద్రబాబు, సర్పంచ్ గిరిజ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: తూంపాయనపల్లె, బొమ్మాయిపల్లె పంచాయతీలలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పాలేరు రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, సర్పంచ్ మహేంద్ర, కేశవరెడ్డి, ఈడిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎల్లప్ప, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, మైనారిటీ నేత ముబారక్, రైతు సంఘ నాయకుడు సుధాకర్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, పార్లమెంటరీ కార్యదర్శి ఆర్‌కే రఘు, నేతలు గోవిందస్వామి, థామస్, వెంకటేష్, బాలాజీ, బుజ్జినాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు శైలేష్ పాల్గొన్నారు.

పుత్రమద్దిలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు దిలీప్‌ప్రతాప్, పార్టీ నేతల హరీష్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, బ్రహ్మతేజ, రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: అయ్యప్పగారిపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేతలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సిద్ధారెడ్డి, నేతలు అమరనాథరెడ్డి, ప్రవీణ్,బాబు, మండల పార్టీ యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.




ముద్దురామాపురంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి ప్రచారం



తూంపాయనపల్లెలో నేతల ప్రచారం



అయ్యప్పగారిపల్లెలో..



పుత్రమద్దిలో నేతల ప్రచారం